క్లుప్తంగా

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో ఇంటర్ చదువుతున్న టి సంజన అండర్–19 జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మరియాల స్వప్న ఆదివారం తెలిపారు. ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంట్‌కు సంజన హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి అభినందించారు. పీఈటీ పావని, పీడీ నీరజతో సంజనను విజయవాడకు పంపించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకులంలో ఫ్రెండ్లీ ఖోఖో మ్యాచ్



బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్‌లో ఉన్న బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం ఫ్రెండ్లీ ఖోఖో మ్యాచ్ నిర్వహించారు. బాల్కొండ మండలం కిసాన్‌నగర్‌కు చెందిన ఎలిజబెత్ పాఠశాల, గురుకుల పాఠశాల విద్యార్థులకు పోటీ జరిగింది. విజేత జట్లకు ప్రిన్సిపాల్ సురేందర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పీఈటీ సంజీవ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మెలగాలి

బాల్కొండ: యువత క్రమశిక్షణతో మెలగాలని ముప్కాల్ ఎస్సై రజనీకాంత్ అన్నారు. ఆదివారం ముప్కాల్ మండలం రెంజర్లలో యువకులకు మత్తు పదార్థాలు, సైబర్ క్రైంపై అవగాహన కల్పించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



బాల్కొండ: మండలంలోని జలాల్‌పూర్‌లో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీఆర్ఎస్ నాయకులు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, అనిల్, లింబారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుడికి సన్మానం

రుద్రూర్: పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించి స్వగ్రామమైన కోటగిరికి వచ్చిన పి సందీప్‌ను స్థానిక ఉద్యోగ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు అశోక్, చెన్నప్ప, కొలంబస్, కాసుల శ్రీనివాస్, ఎం రాజు, గంగాధర్, ఆనంద్, అరుణ్, గంగాధర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం పేర్కొన్నారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో పల్లకీసేవ నిర్వహిస్తామని తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఆర్మూర్‌టౌన్: ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ సూచించారు. పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. కాలనీల్లో చెత్తను తొలగించి, రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కొక్కెర భూమన్న, మద్దూరి గణేశ్, భూమయ్య, కొంతం రాజు, అందాపూర్ సాయన్న, రవి, పోశెట్టి, నల్లసాయన్న పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం భవనంలో ఆదివారం సంఘం క్యాలెండర్‌ను ఎస్సై తిరునగరి గోవింద్, స్థానిక కౌన్సిలర్ గంగమోహన్ చక్రు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీవీఎస్ చక్రవర్తి, ఆసూరి గోవిందరాజస్వామి, తిరునగరి దయాసాగర్, సింహయ్య, శేషారాజు, కిరణ్, భాస్కర్, ప్రవీణ్, నరేంద్ర స్వామి నరసింహ చారి, రవికాంత్, మానకొండూరు భాస్కర్, ప్రకాశ్, సత్యనారాయణ, సురేందర్, శ్రీనివాస్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమ్మర్‌పల్లి: మండలంలోని పలువురు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. బషీరాబాద్ మాజీ సర్పంచ్ సక్కారం అశోక్ కుటుంబ సభ్యులను, నాగాపూర్‌లో జమున సభ్యులను, కోనాసముందర్‌లో బాలేరావు సంతోష్‌ను, మునుగంటి నర్సయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు సుంకెట రవి, ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న తదితరులు ఉన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా..



- పదో తరగతి విద్యార్థులను సన్నద్ధం చేస్తున్న ఉపాధ్యాయులు
- ప్రతిరోజు ప్రత్యేక తరగతులు

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఈ విద్యాసంవత్సరం వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తోంది.

ఆర్మూర్ మండలంలోని 21 జడ్పీహెచ్‌హెచ్‌లలో 691 మంది, కేజీబీవీ, మోడల్ లో 285 మంది పదోతరగతి విద్యార్థులు చదువుతున్నారు. కాగా పాఠశాలలోని పదోతరగతి విద్యార్థుల వందశాతం ఉత్తీర్ణతపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యార్థులను అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. గత నెల డిసెంబర్ నుంచి ప్రతి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు ప్రారంభించగా, జనవరి నుంచి ఉదయం సైతం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాలల్లో ఉదయం 8:15 నుంచి 9:15నిమిషాల వరకు సాయంత్రం 4:15 నుంచి 5:15 వరకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అర్థం కాని పాఠాలను బోధిస్తున్నారు. మరో 40 రోజుల ప్రణాళికతో భాగంగా ప్రతిరోజు విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించి తరగతులు నిర్వహిస్తూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

ప్రత్యేక దృష్టి సారించాం



పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి విద్యార్థి ఉన్నత జీపీఏ సాధించేలా కృషి చేస్తున్నాం. పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం.
– లక్ష్మీనర్సయ్య, బాలుర పాఠశాల హెచ్‌ఎం, ఆర్మూర్

సబ్జెక్టులపై పట్టు సాధిస్తున్నాం



ప్రతిరోజు ప్రత్యేక తరగతుల్లో వివిధ సబ్జెక్టులపై డౌట్స్ ఉంటే ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు క్లారిఫై చేస్తున్నారు. దీంతో సబ్జెక్టులపై పట్టు సాధిస్తున్నాం. పరీక్షలకు విభిన్న రకాల టెక్నిక్‌లను ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా బోధిస్తున్నారు.
– శ్రేయాస్, పదోతరగతి విద్యార్థి, ఆర్మూర్

ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు



పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం చదివిస్తున్నారు. ప్రతి సబ్జెక్టుపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టులపై పరీక్షలు నిర్వహిస్తూ సమాధానాలు రాసేలా అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాల విద్యార్థులందరం మంచి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తున్నారు.
– సాహితి, పదోతరగతి విద్యార్థిని

ప్రభుత్వ నిధులు రికవరీ చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

మాక్లూర్: విలీన గ్రామాల అభివృద్ధికి గత ప్రభుత్వం విడుదల చేసిన నిధులను దారి మళ్లించిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాక్లూర్ మండలం మాణిక్‌బండార్ శివారులోని 217 ఎకరాల్లో వెలసిన భారీ వెంచర్ గత ప్రభుత్వంలో ఉన్న కీలక వ్యక్తులది కావడంతో నాటి అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతోనే విలీన గ్రామాల అభివృద్ధికి అందాల్సిన టీయూఎఫ్‌ఐడీసీ రూ. 10 కోట్ల నిధులను దారి మళ్లించి వెంచర్‌కు వెచ్చించినట్లు పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు నిధులను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు పోతిరెడ్డి, ఊశన్న, పోతన్న, అబ్బయ్య పాల్గొన్నారు.

వీఆర్ఈసీలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్



మాక్లూర్: మండలంలోని దాస్‌నగర్‌లో ఉన్న విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం యాక్సెంచర్, హిందుస్థాన్ కోకాకోలా కంపెనీల ప్రతినిధులు ఉద్యోగాల భర్తీకి రిక్రూట్‌మెంట్ నిర్వహించారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి నియామకపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెబుతారు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్: రైతు భరోసా విషయంలో మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు బుద్ధి చెబుతారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం ఏర్గట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాళ్లరాంపూర్ సహకార సంఘం చైర్మన్ పెద్దకాపు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజాపూర్ణనందం, మాజీ ఎంపీపీ కొలిప్యాక ఉపేంద్ర మాట్లాడారు. తాము అధికారంలోకి వస్తే పెట్టుబడి సాయాన్ని రూ.15వేలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మాట తప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారని ప్రభుత్వం స్పందించి రైతు భరోసా ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ప్రధాని చిత్ర పటానికి క్షీరాభిషేకం



పెర్కిట్: ఆర్మూర్ మండలం పిప్రిలో బీజేపీ నాయకులు ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నూతన సంవత్సరంలో రైతుల ప్రయోజనం కోసం పలు పథకాలను అమలు చేయడాన్ని హర్షిస్తూ పాలాభిషేకం చేసినట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెసు అనిల్, ఆర్మూర్ మండల అధ్యక్షుడు రోహిత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కేసీ ముత్తెన్న, భూషణ్, పండరి, రవి, దేవారెడ్డి, ప్రీతం, కృష్ణ, భోజన్న, ఉదయ్ గౌడ్, పీర్ సింగ్, దాసరి గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హెల్త్‌క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న వినయ్‌రెడ్డి

ఆర్మూర్‌టౌన్: ప్రజల కోసం నిర్వహిస్తున్న ఉచిత హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కిందిబజార్‌లో దేవాంగ సంఘంలో అపర్ణ ఆస్పత్రి సహకారంతో సేవ్‌లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సాయిశ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం డాక్టర్ ప్రకాశ్, డాక్టర్ అపర్ణ, డాక్టర్ అజయ్ సుమారు 200మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్, ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్‌మున్ను, పండిత్ పవన్, మురళీ, ముక్కెర విజయ్, ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మాసపూజోత్సవం



బాల్కొండ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మాస పూజోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో 18 మెట్ల పూజ చేపట్టారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్షాపరులు స్వామియే శరణమయ్యప్ప అంటు శరణుఘోష చేపట్టారు. ఆలయ ప్రాంగణం శరణు ఘోషతో మారుమ్రోగింది.



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న సునీల్‌రెడ్డి



ఆర్మూర్‌లో పార్టీలో చేరిన వారితో వినయ్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరికలు

మోర్తాడ్/ పెర్కిట్: మోర్తాడ్ మండలంలోని సుంకెట్‌కు చెందిన మత్స్యకార సంఘం సభ్యులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తాము పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్మూర్ పట్టణానికి చెందిన పలువురు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వినయ్‌రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్మూర్ ఏఎంసీ చైర్మన్ సాయిబాబా గౌడ్, నాయకులు బి ప్రశాంత్, విజయ్ అగర్వాల్, అల్జాపూర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న పెద్ది సూరి

బోధన్: ప్రభుత్వ విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పెద్ది సూరి డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని డివిజన్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్, గురుకులాల ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కొరవడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. డివిజన్ ప్రతినిధులు రాజు, ప్రశాంత్, కిరణ్, సాయి ప్రసాద్, నరసింహ, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో చిన్నారుల ప్రతిభ



బాల్కొండ: మండల కేంద్రానికి చెందిన శివం డ్యాన్స్ అకాడమీ చిన్నారులు ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో భారత్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన నృత్య పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించారు. అనంతరం చిన్నారులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో గురువు గుజరాతిస్వాతి, చిన్నారులు మేకకీర్తన, అగ్రతి, సాత్విక, సహస్ర తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



సాలంపాడ్ క్యాంప్‌లో సొసైటీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, చైర్మన్ బ్రహ్మరెడ్డి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటోందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతు సంక్షేమ పథకాలను అంకితభావంతో అమలు చేస్తోందన్నారు. మూతపడ్డ నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించేందుకు ప్రభుత్వం సంకల్పంతో ఉందని, చెరుకు పంట సాగుకు రైతులు ముందుకు రావాలని సూచించారు. మంజీర తీరం నుంచి ఇసుక అక్రమ రవాణా సాగకుండా చర్యలు తీసుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సాలూర తహసీల్దార్ శశిభూషణ్‌ను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆదివారం సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న సంఘ కార్యాలయం నూతన గదులకు శంకుస్థాపన, కొనుగోలు కేంద్రం ఆవరణలో కొత్తగా నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని, పున: నిర్మాణం చేసిన ఐడీసీఎంఎస్ గోదాంను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు భరోసా కేంద్రంలో ఆవరణలో పలు ఆలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రతినిధులకు నియామకపత్రాలను అందించారు. సాలంపాడ్‌క్యాంప్ గ్రామంలో కొత్తగా నిర్మించిన సొసైటీ భవనం, గోదాములను ప్రారంభించారు.

సాలూరలో క్రికెట్ టోర్నమెంట్..

సంక్రాంతి పండుగ సందర్భంగా సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ నేతృత్వంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్–4ను ఎమ్మెల్యే ప్రారంభించారు. బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారా చంద్ నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అంకు సంధ్య దామోదర్, చీల శంకర్, గిర్దావర్ గంగారెడ్డి, శరత్, అల్లె జనార్దన్, సందీప్ రెడ్డి, బస్వంత్‌రావు, రాజాగౌడ్, మందర్న రవి, తదితరులు పాల్గొన్నారు.



సాలూరాలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తూ..



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తూ..

ఆర్థికసాయం అందజేత



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన వినయ్–నివేదిత దంపతుల రెండు నెలల పాప అనారోగ్యంతో బాధపడుతోంది. విషయం తెలుసుకున్న టీఎస్ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ చికిత్స కోసం అందించిన రూ. పది వేల ఆర్థికసాయాన్ని కుటుంబ సభ్యులకు స్థానిక నాయకులు ఆదివారం అందించారు. నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

జాన్కంపేట్‌లో..


వేల్పూర్: జాన్కంపేట్ గ్రామంలో గుండెపోటుతో మృతి చెందిన బంగాళి రవి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ అందించిన రూ. పదివేల ఆర్థికసాయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జేమ్స్ గంగారెడ్డి, తాళ్ల పద్మారావు, సొడ శ్రీనివాస్, సొడ శ్రీనివాస్, సొడ అరుణ్‌రాజ్, కె సత్యం, స్టీవెన్, నరేశ్, రూబేన్, నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



పెర్కిట్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని కొటార్మూర్ శ్రీ రమాసత్యనారాయణ స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా లోక దయాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లిక్కి గంగాధర్, కోశాధికారిగా కోమటిశెట్టి రాజలింగం, ఉపాధ్యక్షుడిగా వాక హరిప్రసాద్, ప్రచార కార్యదర్శిగా జక్కుల మోహన్, సంయుక్త కార్యదర్శిగా రంగు నవీన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో విశాఖ గంగా రెడ్డి, శంకర్, రాజేశ్వర్, లక్ష్మీనర్సయ్య, బెన్కి నారాయణ, గౌతం పాండె, దీపక్ కుమార్, సతీశ్ రెడ్డి, భోజారెడ్డి, సంజయ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, అశోక్, పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	క్రావెన్ ది హంటర్ (తెలుగు)-12.10, 6.35, 9.30; బేబీజాన్(హిందీ) - 3.05
స్క్రీన్-2	మార్కో (తెలుగు) - 10.00, 1.05, 7.05, 10.10; మ్యాక్స్ (తెలుగు) - 4.10
స్క్రీన్-3	పుష్ప-2 (తెలుగు) - 12.00; ముఫాసా (తెలుగు) - 4.25, 7.15, 10.05
స్క్రీన్-4	ముఫాసా (తెలుగు) - 10.45; పుష్ప2 - 1.35, 6.00, 10.25

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాక్స్ (తెలుగు)-10.20 10.40 సై (తెలుగు) - 12.55; మార్కో (తెలుగు) - 4.05; పుష్ప-2 (తెలుగు)-6.55
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-10.35; మాక్స్ (తెలుగు) - 1.05; పుష్ప-2 (తెలుగు) - 3.45; మార్కో -7.40, 10.35
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-1.05 9.50 ముఫాసా 3డీ- 5.00, 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2 (తెలుగు) - 10.20, 2.45; మార్కో (తెలుగు) - 7.10; ముఫాసా (3డీ ఇంగ్లీష్) - 10.15
స్క్రీన్-2	ముఫాసా (3డీ తెలుగు) -11.00, 1.50, 4.40, 7.30; పుష్ప-2 (హిందీ) - 10.20
స్క్రీన్-3	మార్కో (తెలుగు) - 11.05; పుష్ప-2 (హిందీ) - 2.10; పుష్ప-2 (తెలుగు) - 6.15; బేబీజాన్ (హిందీ) - 10.40
స్క్రీన్ -4	క్రావెన్ ది హంటర్(తెలుగు) - 11.00, 7.55; క్రావెన్ ది హంటర్ (ఇంగ్లీష్) - 5.00; మార్కో(తెలుగు) - 1.55, 10.50
లలితామహల్	యుఐ (తెలుగు) - 11.15, 2.15; విడుదల2 (తెలుగు) - 6.15,9.15
దేవి	మార్కో-11.00 2.15 6.10 10.10
నటరాజ్	మ్యాక్స్ (తెలుగు) - 2.00, 9.00; క్రావెన్ ది హంటర్(తెలుగు)- 11.00, 6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు) - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,000	వెండి(కిలో)	92,500
22 క్యారెట్స్	73,815		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800